గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, సెప్టెంబర్ 27 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్ద గేటు చౌరస్తా నుంచి చిన్నగేటు వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. పనులు నాణ్యత ఉండాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మాజీ ఎంపీటీసీ ఆనందం, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, నాయకులు రవీందర్‌నాయక్, శివరాంనాయక్, వెంకటయ్యగౌడ్, బాల్‌రెడ్డి, నర్సింహులు, విఠల్‌నాయక్, మోత్కూర్ వెంకటేశ్, ఎల్లయ్య, మోర వెంకటేశ్, రఘునాథ్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య, కిష్టయ్య, ఆంజనేయులు, నర్సింహులు, గోవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, కె శ్రీనివాస్, బి శ్రీను, భరత్‌రెడ్డి, ఆనంద్, బాను, మురళి, గణేశ్ పాల్గొన్నారు.

రుణాల కోసం వచ్చే రైతులను ఇబ్బంది పెట్టొద్దు

తట్టేపల్లి పీఏసీఎస్ మహాజన సభలో మాట్లాడుతున్న చైర్మన్ పి.లక్ష్మారెడ్డి

పెద్దేముల్, సెప్టెంబర్ 27 : రుణాల కోసం సహకార సంఘానికి వచ్చే రైతులను ఇబ్బందులు పెట్టవద్దని సిబ్బందికి చైర్మన్ పి.లక్ష్మారెడ్డి ఆదేశించారు.శుక్రవారం మండల పరిధిలోని తట్టేపల్లి పీఏసీఎస్ మహాజన సభ చైర్మన్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ అంజయ్య, పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ సంఘంలో మొత్తం 886 మంది రైతులకు రూ. లక్ష వరకు 271 మందికి, రూ.1.50 లక్షలు 76 మందికి, రూ.2 లక్షలు 45 మందికి మొత్తం 392 మందికి రుణమాఫీ రాగా 494 మందికి రుణమాఫీ కాలేదన్నారు.రూ.4 కోట్ల 97 లక్షల 50 వేల 455 రూపాయల వరకు రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. అసైన్డ్‌భూములకు, రుణం తీసుకొని కట్టని వారికి లోన్లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. సమయానికి రైతులకు యూరియా,డీఏపీలను సరఫరా చేస్తున్నామని,గోల్డ్‌లోన్‌లు ఇస్తున్నామని, తక్కువ వడ్డీతో లోన్‌లు ఇస్తున్నామని,ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నరేందర్,ఉప్పరి మల్లేశం, హన్మంతు, మొగులప్ప,శంకర్, శ్రీరాం, సీఈవో రాజమౌళి,సిబ్బంది జగదీశ్ రాములు,మలేశం,స్థానిక నాయకులు కె.గోపాల్, డీలర్ అంజయ్య, కె.నర్సింహులు, ఏసప్ప, అంజప్ప, సోహేల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గోదాములను అద్దెకు ఇస్తాం

తట్టేపల్లి పీఏసీఎస్ పరిధిలో ఉన్న 1000,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న రెండు గోదాంలను అద్దెకు ఇస్తామని చైర్మన్ పి.లక్ష్మారెడ్డి తెలిపారు. ఆరు నెలలకు ఒకసారి రెండు గోదాంలకు తొమ్మిది లక్షల రూపాయల వడ్డీని సంఘం నుంచి కడుతున్నామని ఇప్పటివరకు 12 లక్షలు చెల్లించామని ఏడు సంవత్సరాల వాయిదా ఉందన్నారు. గోదాంల అద్దె కొరకు ఎక్కువ మంది ఆశావాహులు ముందుకు వస్తే వేలం వేసి ఇస్తామని దీనిపై త్వరలో పాలక మండలితో సమావేశమై నిర్ణయం తీసుకుంటామన్నారు.

అన్నదాతకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

మహాసభలో మాట్లాడుతున్న ఏకలవ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ

పెద్దేముల్, సెప్టెంబర్ 27: రైతులకు తమ సంస్థ తరపున సరసమైన ధరలకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులు, పురుగుమందులు, వివిధ రకాల మోటార్లు, పనిముట్లను అందిస్తున్నట్లు ఏకలవ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, చైర్మన్ తుల్జప్ప తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అంబురామేశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థ మహా సభను చైర్మన్ తుల్జప్ప ఆధ్వర్యంలో నిర్వహించి పలు అంశాలను చర్చించారు. సమావేశంలో 2023-24లో జరిపిన ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణను చర్చించి ఆమోదించారు. అదే విధంగా నూతన పాలక వర్గాన్ని ఎన్నుకొన్నారు. చైర్మన్‌గా పి.శ్రీనివాస్‌రెడ్డి , వైస్‌చైర్మన్‌గా కిషన్‌రావు, కోశాధికారిగా సావిత్రి,కార్యదర్శులుగా బిచ్చన్న,తుల్జప్పలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఏకలవ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ,చైర్మన్ తుల్జప్ప మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను సైతం కొనుగోలు చేస్తామని,అన్ని గ్రామాలకు సంస్థ సేవలను విస్తరింప చేస్తామన్నారు. కార్యక్రమంలో కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సీఈవో అశోక్, తాండూరు ఏడీఏ రుద్రమూర్తి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సాయికుమార్,డైరెక్టర్లు మోహన్ రెడ్డి, జనార్ధన్, బ్రహ్మచారి, చంద్రశేఖర్, ఏకలవ్య ప్రతినిధులు చంద్రకాంత్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుభ్రం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ బలరాం

కొడంగల్, సెప్టెంబర్ 27 : స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కమిషనర్ సిబ్బందితో కలిసి శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటితో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించేందుకు ఏ విధంగా కృషి చేస్తామో అదే తరహాలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూస్తే పాడయ్యేది మన ఆరోగ్యాలే కాబట్టి స్వచ్ఛతకు ప్రాముఖ్యతను కల్పించి పాటుపడాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

అధ్వానంగా రహదారులు..

■ తరచూ గుంతల్లో పడుతున్న వాహనదారులు ■ ప్రయాణమంటేనే భయపడే పరిస్థితి

వంతెనపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 27 : మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు మరింత ధ్వంసమయ్యాయి. పాడైన రోడ్లకు అధికారులు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో వర్షాలకు మోకాళ్లలోతు గుంతలు పడి ప్రయాణానికి ప్రజలు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి చినుకులు కురిసినా రోడ్లు బురదగా మారుతున్నాయి. కాలినడకన వెళ్లే ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. బొంరాస్‌పేట మండల కేంద్రం నుంచి మెట్లకుంట గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని చాలా ఏండ్ల నుంచి ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డంతా గుంతలు పడి అధ్వానంగా మారింది. మెట్లకుంటతో పాటు తండాలకు చెందిన ప్రజలు నిత్యం మండల కేంద్రానికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వడిచెర్ల నుంచి ఊరేనికితండా వరకు ఉన్న మట్టిరోడ్డు కూడా వర్షాలకు బురదగా మారడంతో తండా నుంచి నుంచి బయటకు రావాలంటే ఇబ్బందిగా మారిందని తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్‌కు, మండల కేంద్రానికి రావాలంటే ఈ రోడ్డే తమకు ప్రధాన రహదారి అని తండా ప్రజలు తెలిపారు. ప్రభుత్వం స్పందించి మట్టి రోడ్లను బీటీ మార్చడానికి నిధులు మంజూరు చేసి రోడ్లను అభివృద్ధి చేసి ప్రయాణ కష్టాలు తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వంతెనపై గుంతలు.. వాహనదారుల ఇబ్బందులు

దుద్యాల మండలంలోని హకీంపేట గ్రామానికి సమీపంలో ఆర్ అండ్ బీ రోడ్డు వంతెనపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో వర్షపు నీరు నిలువడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై ప్రతినిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. గుంతలను గమనించక వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట గుంతలు తెలియక కిందపడి గాయాలపాలవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం: సురేందర్‌రెడ్డి, ఏఈఈఆర్

బొంరాస్‌పేట నుంచి మెట్లకుంట వరకు, వడిచెర్ల నుంచి ఊరేనికితండాకు బీటీ రోడ్లు నిర్మించడానికి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడుతాం.

గుంతలమయంగా జాతీయ రహదారి

తాండూరు రూరల్, సెప్టెంబర్ 27: జాతీయ రహదారి పై ప్రయాణం ప్రాణాంతకంగా మారుతోంది. తాండూరు – కొత్తాపూర్ మధ్య జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయి. పనులు నత్తనడకన సాగుతుండడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం వస్తే బురద...వర్షంలేకుంటే దుమ్ముధూళితో సతమతమవుతున్నారు. సుమారు 10 కిలో మీటర్ల వరకు ప్రయాణం నరకంగా మారింది. ప్రధానంగా తాండూరు మండల పరిధిలోని అల్లాపూర్, గౌతాపూర్–తాండూరు మధ్య రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వీటిని కనీసం మట్టితో కూడా పూడ్చడంలేదు. భారీ వర్షం కురిసినప్పుడల్లా ద్విచక్రవాహనదారులు గుంతల్లో పడిపోతున్నారు. ఉదయం స్కూల్‌కు వెళ్ళే వారు అనేక ఇబ్బందులుకు గురవుతున్నారు. అల్లాపూర్ గ్రామ సమీపంలో పెద్ద గుంతలు ఏర్పడంతో లారీలు కూరుకుపోతున్నాయి. దాంతో వాహనాల రాకపోకలు తీవ్ర విఘాతం ఏర్పడుతోంది. ఇదిలావుంటే రిలయన్స్ పెట్రోల్ బంకు నుంచి విజయ సాయి దవాఖానా వరకు ఏర్పడిన గుంత మరీ నరకంగా మారింది. వాహనదారులు ఎటూ నుంచి ఎటూ వెళతారో తెలియని ఆయోమయ పరిస్థితి. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తరుచూ గుంతల్లో పడిపోయి, కాళ్లు, చేతులు విరిగిన సందర్భాలు ఉన్నాయి. అధికారుల అలసత్వం కారణంగా చించోలి రోడ్డు పై ప్రయాణం నరకంగా మారింది. ప్రయాణికుల అవస్థలను తీర్చేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

పరిగి, సెప్టెంబర్ 27: కొండా లక్ష్మణ్ బాపూజీకి పలువురు ఘనంగా నివాళులర్పించారు. లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం పరిగిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, వెంకటేష్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు

బషీరాబాద్, సెప్టంబర్ 27: విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గొట్టిగఖుర్ధు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రచించిన 'గొట్టిగఖుర్ధు మణిపూసలు' పుస్తకా విష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా వినడం, నేర్చుకోవడంతో విద్యార్థుల భవిష్యత్ చాలా గొప్పగా ఉంటుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందన్నారు. విద్యార్థి అభిరుచికి తగ్గట్టు పాఠాలు చెప్పడం విద్యార్థులు చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు. విద్యార్థి దశలోనే రచనలపై ఆసక్తి పెంపొందించడం చాలా మంచి పరిణామం అన్నారు. విద్యార్థుల్లో అలాంటి ఆసక్తిని పెంచేందుకు కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయుడు కవి వడిచర్ల సత్యంను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌పై విమర్శలు చేస్తే ఊరుకోం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ మధుకర్

మర్పల్లి, సెప్టెంబర్ 27 : మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మాజీ జడ్పీటీసీ మధుకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల పట్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలను విచారణ పేరుతో పోలీసులు అరెస్టుచేసి కొట్టడంపై ఎస్సై ని అడిగేందకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు.. స్పీకర్ ప్రసాద్ కుమార్ అంటే తమకు ఎంతో అభిమానమని, కానీ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే అనంద్‌పై చేస్తున్న విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టిపెట్టాలన్నారు.. మరోసారి బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధానకార్యదర్శి రాచయ్య, యూత్ అధ్యక్షుడు మధుకర్, నాయబ్‌గౌడ్ పాల్గొన్నారు

వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న వీఆర్ఏ వారసులు

కొడంగల్, సెప్టెంబర్ 27: వీఆర్ఏలుగా విధులు నిర్వహించి 61 సంవత్సరాలు పైబడితే వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏ వారసులు కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ వారసులు మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం. 81,85ల ప్రకారం 61 సంవత్సరాలు పైబ డిన వీఆర్ఏల ఉద్యోగాలను వారసులకు ఇవ్వాలని ఉందని కాబట్టి ఆ జీవోల ప్రకా రం వారసులకు వెంటనే ఉద్యోగాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

విజ్ఞాన మేళాలతో సృజనాత్మక ఆలోచనలు

విజ్ఞాన మేళాను ప్రారంభిస్తున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి. విజేతలకు బహుమతులను అందిస్తున్న ఎంఈవో రాంరెడ్డి

కొడంగల్, సెప్టెంబర్ 27: విజ్ఞాన మేళాలు విద్యార్థుల ఆలోచనలకు పదునుపెడుతాయని, వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి మేళాలు ఎంతో ఉపయోగపడుతాయని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. జిల్లా స్థాయి యువజనోత్సవాల సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజ్ఞాన మేళాను వారు ప్రారంభించారు. జిల్లా పరిధిలో మొత్తంగా 35 పాఠశాల విద్యార్థులు ఈ విజ్ఞాన మేళాలో పాల్గొని వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం సైన్స్‌పైనే ఆధారపడి ఉందని, సైన్స్‌పై మక్కువ ఉన్న ఎందరో శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలను అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి సైన్స్ పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే మునుముందు శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. విజ్ఞాన మేళాలు విద్యార్థుల ఆలోచన శక్తిని పెంచుతున్నాయని, ఇటువంటి వాటిలో విద్యార్థులు ఆసక్తిని కనబరిచి తమ ప్రతిభను ప్రదర్శించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంఈవో రాంరెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT-332617

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు మెసర్స్ సాహిత్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అందులో తెలిపిన ప్రతివాదులపై సేల్ డీడ్స్ రద్దు మరియు శాశ్వత నిషేధాజ్ఞను కోరుతూ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ (FTC), మహబూబ్‌నగర్ (OS No.618 of 2022 గా రీ నెంబర్ చేయబడినది మరియు VIII అడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జ్, రంగారెడ్డి జిల్లా న్యాయస్థానానికి బదిలీ చేయబడినది) సమక్షంలో సివిల్ దావా O.S.No.3 of 2022 దాఖలు చేయబడినది. గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం నా క్లయింట్ ద్వారా దాఖలు చేయబడిన C.M.A.No. 349 of 2022లో సదరు ట్రయల్ కోర్ట్ సదరు దావా నిర్ణయాన్ని తెలిపే వరకు ట్రయల్ కోర్ట్ సమక్షంలో పార్టీలు ఎవ్వరూ దావాను నిరుపయోగంగా మార్చడానికి ఎటువంటి చర్యలు తీసుకోకూడదని గమనించి 26.06.2024న పరిష్కరించాలని నిర్ణయించినది.

అందువల్ల, మేకగూడ గ్రామం, జి.పి.దర్గా రోడ్, నందిగామ మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.753/పార్ట్, 754/పార్ట్, 755/పార్ట్, 756/పార్ట్, 758/పార్ట్, 681/పార్ట్, 692/పార్ట్‌లో మరియు వెల్జేరియా గ్రామం-2, ఫరూక్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, వద్ద గల సర్వే నెం.274/పార్ట్, 275/పార్ట్, 276/పార్ట్‌లో ఆస్తి, మొత్తం ఎక.24.22 గుంటలు ప్లస్ 3038 చ.గజాల విస్తీర్ణంకు సంబంధించి LP.No. 000287/LO/PLG/HMDA/2019 ద్వారా సువర్ణ సంపదగా పేరొందిన లేఅవుట్ పరంగా మెసర్స్ వాహిణి ఎస్టేట్స్ యొక్క పార్టీలలో ఒకరు లేదా వారి ద్వారా లేదా క్రింద క్లెయిం చేస్తున్న ఎవరేని వ్యక్తితో ఏవిధమైన వ్యవహారం కుదుర్చుకోరాదని సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

M.V.S. ప్రసాద్, V.V. పూర్ణచంద్రరావు, K.సుబ్బారావు, అడ్వకేట్స్
9440326025
హైదరాబాద్, తేది: 29.09.2024

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely **Mr. RAJESH JAGU** (AADHAAR No. 5551 9153 8057), Son of Late SURYA CHANDRA J purchasing the bearing **PLOT No. 18,** Land Area of **183 Sq.yards,** in **PHASE No. 13,** in Sy.Nos. 18 & 19, situated at **"MEKAVANAMPALLY VILLAGE",** MOMINPET Mandal, VIKARABAD District, Telangana State from it's Legal Owner and peaceful Possessor Namely **M/s. GREENMETRO INFRATECH & PROJECTS PVT. LTD. (CIN No. U70100TG2014PTC093161)** through it's authorized Person and my Client has also paid substantial sale consideration amount to the above said seller for purchase of above said property.

Any person/s or any organization is having any right, title, interest, claim, Road widening issues, FTL Land Issue, Assigned Land Issue or any other Govt. Side Issues, Prior Agreements, Token Advances, Civil Issues, Neighbour Issues, Family Issues, Charge or Demand or any type of other issues on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **TEN (10) DAYS** from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration office, thereafter no claims of whatsoever nature shall not be entertained.

Sd/- S.VENKAT RAO,
M.Com., LL.B., Advocate
Plot No. 1, Kondapur "X" Road,
Serilingampally, Hyderabad,
Cell: 9848247466.

స్వచ్ఛత కోసం సమయం కేటాయించాలి



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్

వికారాబాద్, సెప్టెంబర్ 27 : పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి గురుకుల పాఠశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు సమయం కేటాయించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వారానికి కనీసం 2 గంటలు స్వచ్ఛత కోసం పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అపర్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్రవంతి, సల్మా, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సులపై విద్యార్థులకు అవగాహన



కొడంగల్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

కొడంగల్, సెప్టెంబర్ 27: వృత్తి విద్య కోర్సులపై అవగాహన కలిగి ఉంటే ఆ విభాగంలో విద్యార్థులు రాణించే అవకాశం ఉంటుందని వృత్తి విద్యాకోర్సు ఉపాధ్యాయులు మహేశ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విద్యార్థులను తీసుకెళ్లి విద్యుత్ నిర్వాహణలపై అవగాహన కల్పించారు. వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేయడం వల్ల ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధిని కూడా పొందవచ్చని సూచించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వివిధ విభాగాల్లో చేపట్టే విధుల పట్ల ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీడీ అజిత్‌తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

33 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ప్రకటించాలి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 27 : రెండవ పీఆర్‌సి కమిటీ నివేదికపై ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించి 33 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే పీఆర్‌సిని ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, బొంరాస్‌పేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాల్, నరేందర్‌గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయులను కలిసి యూటీఎఫ్ సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ఇవ్వాలని, బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, అవసరమైన మేరకు విద్యాబోధకులను నియమించాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, డీఎస్సీ ఫలితాలను ప్రకటించి ఉపాధ్యాయల పోస్టులను భర్తీ చేయాలని, బకాయిలో ఉన్న వివిధ రకాల బిల్లులను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మోయిజ్‌ఖాన్, మండల కార్యదర్శులు అ